సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 1: కాలనీలు, బస్తీల్లో నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి డివిజన్‌లోని దయార్‌గూడలో కాలనీ వెల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ముందుగా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కాలనీ లతోపాటు అపార్ట్‌మెంట్లలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలనీ ప్రజలను ఎమ్మెల్యే అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బీఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కళ్లెం శంకర్, మధుసూదన్, బీ. మహేందర్, నర్సింగరావు, యాదగిరి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.


కూకట్‌పల్లి దయార్‌గూడలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, కాలనీవాసులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1: కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆదివారం వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పేట్‌బషీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే ఆయన ఆయా విభాగాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

గోశాల ప్రారంభం

● కొంపల్లి మున్సిపాలిటీ అపర్ణ ఫామ్ గ్రోస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆనంద గోకుల గోశాలను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, కౌన్సిలర్, జంద కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి పాల్గొన్నారు.

కొంపల్లిలో గోశాలను ప్రారంభించి ఆవుకు దానా తినిపిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, బీఆర్ఎస్ నాయకులు

'అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్'

కొండాపూర్‌లోని జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా

కొండాపూర్, డిసెంబర్ 1 : అబద్దాలు చెప్పి ఆడబిడ్డలను మోసగించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని ఆదివారం ఆయన కొండాపూర్‌లోని జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఆడ బిడ్డలను అబద్దపు హామీలతో నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. తర్వాత ప్రభుత్వ దవాఖానలో ప్రసవానికి వచ్చే వారికి కేసీఆర్ కిట్‌లు, ప్రభుత్వం ఇచ్చే నగదును ఎగ్గొట్టిందన్నారు. ఆడబిడ్డలు నమ్మి మోసపోయారని అన్నారు. ఎన్ని కలెప్పుడొచ్చినా గెలుపు బీఆర్ఎస్‌దే అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, డిసెంబర్ 1 : కాలనీల్లో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్‌రావు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని గణేశ్‌నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై కాలనీ వాసులు ఆదివారం బీఆర్ఎస్ నేత సతీశ్‌రావును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధి పనులను చేపట్టగా, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందన్నారు. అధికారులకు సమస్యలను విన్నవించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ హామీలు.. నీటిమూటలు

● ఆరు గ్యారంటీలు అటకెక్కాయని బీజేపీ శ్రేణుల నిరసన

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినప్పటికీ ఆ పార్టీ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలు నీటిమూటలుగానే మిగిలాయని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం కొంపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారెంటీల హామీలు అటకెక్కాయని పేర్కొంటూ ప్లకార్డులు చేతపట్టి, బైక్‌ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం పూర్తిగా కుంటుబడిందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ప్రజానీకానికి నమ్మకద్రోహం చేసిందని, రైతులు, సామాన్యులు, కార్మికుల జీవనోపాధి సంక్షోభంలో పడిపోయిందన్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సంబురాలు చేసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానం పిలుపునివ్వడం సిగ్గుచేటన్నారు. ప్రజలు త్వరలోనే కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నిరసనలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్‌సాగర్, మహిళా మోర్చా నాయకులు సరితారావు, కుత్బుల్లాపూర్ కోకన్వీనర్ శివాజీరాజ్, ప్రభారి వాసు, కొంపల్లి శాఖ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శంకర్‌నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, చక్రధర్, నరసింహ, మహేందర్‌సాగర్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

ఆకట్టుకున్న 'పెయింటింగ్స్'

మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో పరిచయ్ ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వాటర్ కలర్ క్యాంపు నిర్వహించారు. 18 మంది కళాకారులు పాల్గొని 30 వాటర్ కలర్ పెయింటింగ్స్ వేశారు. సంజయ్ అష్టపుత్ర, డాక్టర్ నీరజ్ రాజ్, జయ్వంత్ నాయుడులతో ప్రత్యేక ఆర్ట్ టాక్‌లను నిర్వహించారు.

– కొండాపూర్, డిసెంబర్ 1

నేడు సూరారంలో ట్రస్మా సమావేశం

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 1 : మేడ్చల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా)సమావేశం సోమవారం సూరారం వీఐపీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. హెచ్ఎంలకు శిక్షణతోపాటు టెక్నికల్ అంశాలపై అవగాహన కల్పిస్తారు. స్టేట్‌ప్లానింగ్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, అకడమిక్ మానిటరింగ్ అధికారి రవీందర్‌రాజు పాల్గొంటారు.

నర్సింగ్‌రావుకు డాక్టరేట్

డాక్టర్ మధు క్రిషన్ నుంచి డాక్టరేట్ అందుకుంటున్న నర్సింగ్‌రావు

దుండిగల్,డిసెంబర్1: సీనియర్ జర్నలిస్ట్, మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ బొల్లమల్ల నర్సింగ్‌రావు చేస్తున్న సామాజిక సేవలను అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ గుర్తించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఆదివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ అంబాసిడర్, చైర్మన్ అండ్ చీఫ్ డైరెక్టర్ ఆఫ్ ఏయూ జీపీ, ఎమినెంట్ సైంటిస్ట్ ప్రొ. డాక్టర్ మధు క్రిషన్ బొల్లమల్ల నర్సింగ్‌రావుకు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

PUBLIC NOTICE

This is here by informed to the General public that. My client namely VENKATA SURYA SUBRAHMANYAM RACHERLA S/O Venkata Rao Racherla Aged about 84 years, Occ: Retired, Residing at Flat no. 306, Block no. C, Ramky one Galaxia, nallagandla, Serilingampally, RR Dist, Hyderabad, 500019, Telangana has lost the original property document vide sale deed no. 4438/1982 dated: 21-06-1982 SRO Hyderabad East, Ranga Reddy dist, Telangana, This agriculture land admeasuring 70 acers covered by sy. No. 94,95,96,97 & 103, land marked as p.no. 616, admeasuring 300 sqare yards situated at Almasguda village, Hayathnagar taluk, Rangareddy dist. Bounded by NORTH; Road 20ft. wide road, SOUTH, Plot no. 647, EAST, Plot no. 617, WEST, Plot no. 615, while my client travelling house to Serilingampally on 03-11-2024, in the said transit the above referred document got lost. If anybody have found the above documents of the property, they may contact undersigned address with all relevant documents as my client is unable to trace it

B.R. PRAMOD KUMAR, Advocate
Flat No.408, Teja's Hari villu. Huda Colony, Chandanagar, Hyd-050
Cell:9866032875, 99893 67514

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE CUM I ADDITIONAL FAMILY COURT, MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MEDCHAL
G.W.OP. NO. 28 OF 2024

Between:
Smt. Marepally Gajula Pallavi ...Petitioner
And
All concerned ...Respondents
To
All concerned
Sirs / Madam,

Kindly take notice that Smt. Marepally Gajula Pallavi, W/o. Marepally Gajula Parmesh has filed a case seeking declaration from Court to appoint her as a Guardian of Marepally Gajula Harinath, S/o. Marepally Gajula Parmesh to sale the Minor property. If anybody having any objection appointing her as Guardian to Sale property can approach the Honourable Court on 03/01/2025 at 10.30 AM in the above referred matter, failing which the Court will pass appropriate orders and decided the case by setting exparte. The following is the suit schedule property.

All that House bearing No. 42-055 (PTIN No. 1151801359), admeasuring 200.0 Square yards or 167.2 Square meters with plinth area of 7200.0 Square feet, RCC (Ground + 3), each Floor admeasuring 1800.0 Square feet at Anjaiah Nagar, Jagathgirigutta, Quthubullapur Mandal, Medchal-Malkajgiri District, bounded by: North: H.No. 42-43 of Kavitha, South: 42-42/3 of Maruthi, East: H.No. 15'-0" Wide Road, West: H.No. 15'-0" Wide Road.

Sd/- PRAVVEEN DUBEY, Advocate
Office: Shop No. 6, Siri Towers, Behind Indian Oil Petrol Pump, IDPL Colony 'X' Roads, Balanagar, Hyderabad-500 037, T.S.,
Mobile: 9849297139.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

దుండిగల్, డిసెంబర్ 1: దుండిగల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం 1985-86 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం అంతా కలిసి పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. నాటి హెచ్ఎం వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బీ.శ్రీనివాస్‌రెడ్డి,అడ్వకేట్ రవీందర్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్, డిసెంబర్ 1: కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు ఆదివారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కౌన్సిలర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

అనంతరం వివిధ శుభకార్యాలకు హాజరుకావాలని పలువురు కౌన్సిలర్‌కు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్

అఖిల అపార్ట్‌మెంట్ వాసులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, డిసెంబర్ 1 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తెలిపారు. ఆదివారం డివిజన్ పరిధిలోని అఖిల అపార్ట్‌మెంట్ వాసులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసు కోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంద న్నారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధిలైట్లు, వర్షపునీటి డ్రైన్‌లను నిర్మించి పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే అవసరం

తెక్వాండో మార్షల్ ఆర్ట్స్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 1 : ప్రస్తుత సమాజంలో ఆత్మరక్షణతోపాటు ఆరోగ్య పరిరక్షణ కోసం కరాటే అవసరమని ప్రముఖ కరాటే మాస్టర్ నాగరాజు అన్నారు. బీటీఏ నాగరాజు మాస్టర్ ఆధ్వర్యంలో కొంపల్లి ఏఎంఆర్ గార్డెన్స్‌లో ఆదివారం తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. అకాడమీ కోచ్ భార్గవ్, స్వామి, నిర్మల్ కోచ్ అక్షయ్,వెంకట్, తిరుపతి, శ్రీను, శివ బాలరాజ్,బ్లాక్ బెల్ట్ హోల్డర్స్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ సభ్యులకు సన్మానం

మియాపూర్ : నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన బ్రాహ్మణ సేవా సంఘం కేంద్ర కమిటీ ప్రతినిధులను నిజాంపేట, బాచుపల్లి కామాక్షి బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కామాక్షి బ్రా హ్మణ సంఘం ప్రతినిధులు నర్సింహారావు, సుధాకర్, కరుణాకర్, శంకర్, శ్రీనివాస్, రామారావు, పీఆర్‌కే మూర్తి పాల్గొన్నారు.

చెకుముఖి పోటీల్లో యూనిక్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న యూనిక్ హైస్కూల్ కరస్పాండెంట్ శివయ్య తదితరులు

దుండిగల్, డిసెంబర్ 1 : జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సంబరాల్లో చింతల్ యూనిక్ హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. ఆదివారం కొంపల్లిలోని సుందర్ అకాడమీలో నిర్వహించిన ఈ పోటీల్లో యూనిక్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. రాష్ట్రపతి నిలయం కార్యదర్శి రజినీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా యూనిక్ హైస్కూల్ కరస్పాండెంట్ శివయ్య, హెడ్మాస్టర్ నాగభూషణం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. జేవీవీ ప్రతినిధులు వరప్రసాద్, బురాన్, ఉపాధ్యాయుడు ఎల్లేశ్ పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

శేరిలింగంపల్లి,డిసెంబర్ 1 : ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ హబీబ్‌ఉల్లాఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ శ్రీరామ్‌నగర్ కాలనీ సీ బ్లాకులో సుధీర్, శోభిత దంపతులు నివాసం ఉంటున్నారు. ఐటీ కారిడార్‌లోని ఓ కంపెనీలో సుధీర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తుండగా శోభిత గృహిణి. కాగా ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శోభిత బెడ్‌రూంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనా స్థలానికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా శోభిత మృతికి కారణాలు తెలియరాలేదని ఇన్‌స్పెక్టర్ హబీబ్‌ఉల్లాఖాన్ తెలిపారు.

సీపీఐ నాయకుడు బాల మల్లేశ్‌కు నివాళి



జగద్గిరిగుట్ట, డిసెంబర్ 1 : సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలమల్లేశ్ పోరాటం మరువలేనిదని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. బాల మల్లేశ్ మృతికి సంతాపంగా ఆదివారం జగద్గిరిగుట్టలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉమామహేశ్, ఏసు రత్నం, హరినాథ్, స్వామి, హైమవతి, బాస్కర్, రాములు రవి, రాము, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

దుండిగల్,డిసెంబర్1 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి మమత వైద్యశాల సమీపంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆదివారం పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. 17వ వార్డు కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజు పాల్గొని అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘం మేడ్చల్ జిల్లా వ్యవస్థాపక కోశాధికారి టీ. అనిల్‌కుమార్‌గుప్తా, నవీన్, ఆంజనేయులు, ప్రసాద్, రాజేందర్ పాల్గొన్నారు.

పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి

పలుచోట్ల వర్ధంతి వేడుకలు


సుచిత్ర చౌరస్తాలో పోలీస్ కిష్టయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 : తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతిని ఆదివారం సుచిత్ర చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి మధుసూదన్‌రాజ్, నాగేశ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, స్వామిముదిరాజ్, శివకుమార్, సాయిలు, మహిళలు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో..

బాలానగర్ : తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ప్రాణాలర్పించిన త్యాగమూర్తి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అని కూకట్‌పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు డివిజన్ ముదిరాజ్ సంఘం చైర్మన్ ఏడుకొండలు, అధ్యక్షుడు రమేశ్‌బాబు ముదిరాజ్, కోఆర్డినేటర్ హరినాథ్‌ముదిరాజ్, ముదిరాజ్ విజయ్‌కుమార్, డి. అనిల్‌కుమార్, స్వామి, రవీందర్, శ్రీనివాస్, ధర్మేందర్, మురళీ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


బాలానగర్: కిష్టయ్యకు నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు


దుండిగల్: నివాళులర్పిస్తున్న ముదిరాజ్ ప్రతినిధులు

దుండిగల్ పరిధిలో..

దుండిగల్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో హెచ్ఎంటీ కాలనీలోని పోచమ్మ టెంపుల్ వద్ద ఘనంగా నిర్వహించారు. కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మలి దశ ఉద్యమంలో పోలీస్ కిష్టయ్య తన పిస్తోలుతో కాల్చుకొని ప్రాణాలర్పించడం మరువలేనిది అన్నారు. కార్యక్రమంలో ఓల్డ్‌బోయిన్‌పల్లి అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్, మేడ్చల్ జిలా మత్స్య శాఖ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్, సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ ముదిరాజ్, వివిధ పార్టీలకు చెందిన ముదిరాజ్ నాయకులు శేఖర్, కుమారస్వామి, యాదగిరి, పండుగ వెంకటేశ్, రవీందర్, పద్మక్క, రామకృష్ణ, బాల్‌రాజు, ఎ.శ్రీనివాస్, సుగ్రీవుడు, పాండురంగ, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల దృష్టి మరల్చి చోరీలు

● ఐదుగురు పాత నేరస్తులు అరెస్టు ● పరారీలో మరో ఇద్దరు

శేరిలింగంపల్లి, నవంబర్ 1: రద్దీప్రాంతాలు, బస్టాండ్లు, మెట్రో స్టేషన్లు, బస్సుల్లో ప్రయాణిస్తూ ప్రయాణికుల దృష్టిమరల్చి చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను ఆర్సీపురం పోలీసులు అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించి గచ్చిబౌలిలోని కార్యాలయంలో ఆదివారం మాదాపూర్ డీసీపీ వినీత్ వివరాలు వెల్లడించారు.

బీహెచ్ఈఎల్ కీర్తిమహల్ ప్రాంతానికి చెందిన ఎ.శ్రీనివాస్‌రావు ఈనెల 25న సికింద్రాబాద్ వెళ్లేందుకు బీహెచ్ఈఎల్ నుంచి బస్సు ఎక్కాడు. మార్గమధ్యలో ఆర్సీపురం పరిధిలో కానుకుంట హెచ్‌పీ పెట్రోల్‌బంకు ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆయన మెడలో ఉన్న 17 తులాల బంగారు గొలుసును స్నాచింగ్ చేశారు. దీంతో బాధితుడు రామచంద్రపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి.. మల్లెపల్లి మంగల్‌బస్తీకి చెందిన ఉపాడి బోలె నాథ్, అబ్దుల్ మన్నన్, కంబల్ సికిందర్, ఉప్పాడ సునీల్, ఆసిఫ్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఖదీర్, హఫీజ్‌పేట్‌కు చెందిన కాంబ్లీ సికిందర్, మక్కన్ కసబ్‌లు స్నాచింగ్‌లు, చోరీలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వారిలో బోలెనాథ్, అబ్దుల్ మన్నన్, సికిందర్, సునీల్, ఖదర్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరం అంగీకరించారు. వీరందరూ సైబరాబాద్, హైదరాబాద్ జంట కమిషనరేట్ల పరిధిలో 30 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తేలింది. వీరు గతంలో పలు మార్లు జైలుకు వెళ్లివచ్చారు.

ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు నిందితులు సికిందర్, మక్కన్‌లు పరారీలో ఉన్నారు. వీరిపై పీడీ యాక్టు పెట్టనున్నట్లు డీసీపీ తెలిపారు. సమావేశంలో మాదాపూర్ ఏడీసీపీ జయరాంరెడ్డి, మియాపూర్, మాదాపూర్ ఏసీపీలు నర్సింహారావు, శ్రీకాంత్, చందానగర్ సీఐ పాలవెల్లి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్ల పంపిణీ

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 1: అనాథలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రాణాప్రతాప్ కోరారు. కేపీహెచ్‌బీ కాలనీలోని సేవ్ ఏ లైఫ్.. సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురగణ రాణాప్రతాప్ అధ్యర్యంలో ఆదివారం దేవాలయాల వద్ద, రోడ్లపై జీవించే అనాథ వృద్ధులు, చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తిక మాసంలో పేదలకు సాయం చేస్తే మంచి జరుగుతుందన్నారు. అనాథలను ఆదుకునేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కుకునూరి పూర్ణచందర్ రావు, శంకర్‌రావు తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL II DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST. AT:: MEDCHAL
G.W.O.P No. 33 of 2024

BETWEEN:
Pagidi Shreya (Minor) D/o Late Purushotham reddy Aged About 17 Years,Occupation Student. Smt Pagidi Jyothi Reddy,W/o Late Purushotham Reddy, Aged about 46 Years, Occupation House wife/o Of Flat No.301, Ramky One Marwel, Gajularamaram, Qutubullapur, Mechal-Mal